# సేవలు అద్వితీయం..

## సిహెచ్.రమేష్ బాబు, టి.సూర్యనారాయణకు సన్మానం

**శామ్, ఏప్రిల్28(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలో శుక్రవారం న జిఎం సివిల్(కార్పొరేట్) గా విధులు నిర్వర్తిస్తూ 30.04.2023 న పదవీవిరమణ చేయుచున్న సిహెచ్.రమేష్ బాబు, కొత్తగూడెం ఏరియా ఏజిఎం సివిల్ గా విధులు నిర్వహిస్తు పదోన్నతి పొంది జిఎం సివిల్ (కార్పొరేట్)గా వెలుతున్న సంధర్భముగా సూర్యనారాయణని కొత్తగూడెం ఏరియా అధికారులు జిఎం కార్యలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు వారిని అధికారులు పూల మాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిహెచ్.రమేష్ బాబు జిఎం సివిల్ (కార్పొరేట్) సింగరేణి సివిల్ విభాగానికి చేసిన సేవలకు కొనియాడారు. అదే విధముగా జిఎం సివిల్ (కార్పొరేట్) గా వెలుతున్న టి. సూర్యనారాయణ కొత్తగూడెం ఏరియాలో సివిల్ విభాగములో చేసిన సేవలను తద్వారా కొత్తగూడెం ఏరియాను ఉత్పత్తి, రవాణాలో అగ్రగామిగా ఉంచటంలో ఏవిధముగా కృషి చేశారో కొనియాడుతూ బవిష్యత్తులో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం



ఎస్.సుధాకర రావు, జిఎం సివిల్ సిహెచ్.రమేష్ బాబు, జిఎం సివిల్ టి.సూర్యనారాయణ, ఎస్ఓటుజిఎం శ్రీరమేష్, ఏజిఎం సివిల్ కార్పొరేట్ సిహెచ్.రామ కృష్ణ, సిఎంఓఏఐ కొత్తగూడెం ఏరియా ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, ఇంచార్జ్ ఏజివఎం పర్సనల్ డి.కిరణ్ బాబు, డిజిఎం ఫైనాన్స్ టి.రాజ శేఖర్, ఏఎస్ఓ ఎం.వెంకటేశ్వర్లు,జికేఓసిస మేనేజర్ ఎస్.ఎస్.ఆర్.మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, ఎస్ఈ(ఈ అండ్ ఎం) స్టోర్స్ రత్న ప్రకాష్, ఎస్ఈ(ఈ ఎం) ఆర్సిహెచ్పి విశ్వేశ్వర రావు, క్వాలిటి మేనేజర్ మదన్ మోహన్, ఎస్టేట్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, సీనియర్ పిఓ లు జి.సుధాకర్, ఎం.మురళి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## రిజర్వేషన్లను రద్దు చేస్తామనడం

# సరికాదు

- కుటిల రాజకీయాలకు రాబోయే ఎన్నికలలో చెంపపెట్టు తప్పదు
- కుల మతాల మధ్య చిచ్చు పెట్టడం బిజెపి వైఖరిగా మారింది
- కేంద్రమంత్రి హెూదాలో మత కల్లోలాలను సృష్టించడం సబబు కాదు
- రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగిస్తుంది
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంచార ముస్లిం జాతి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రసూల్

## జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్

**శామ్, ఏప్రిల్28(కెరటం ప్రతినిధి)**

రిజర్వేషన్లను రద్దు చేస్తామనడం సరికాదని, కుటిల రాజకీయాలకు రాబోయే ఎన్నికలలో చెంపపెట్టు తప్పదని, కుల మతాల మధ్య చిచ్చు పెట్టడం బిజెపి వైఖరిగా మారిందని, కేంద్రమంత్రి హెూదాలో మత కల్లోలాలను సృష్టించడం సబబు కాదని, రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంచార ముస్లిం జాతి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రసూల్ తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్ని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్వయంగా ప్రకటించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంచార ముస్లిం జాతి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రసూల్ అధ్యక్షతన శుక్రవారం నమాజ్ అనంతరం కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా నిరుపేద ముస్లింలకు కల్పించిన నాలుగు పర్సెంట్ రిజర్వేషన్లను రద్దు చేస్తామనటం కేంద్ర బిజెపి కుటిల రాజకీయాలకు రాబోయే ఎన్నికలలో చెంపపెట్టు లాంటి తీర్పు ఇస్తారని కేంద్రమంత్రి హెూదాలో తమ పరిపాలన లేని రాష్ట్రాలలో కుల మతాల మధ్య చిచ్చు పెట్టడం బిజెపి వైఖరిగా మారిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్వతంత్ర భారత దేశంలో ప్రజల మనోభావాలను కించపరిచిన ఏ పార్టీ అయినా ఆ పార్టీని ప్రజలు తిరస్కరిస్తారని మత కల్లోలాలను సృష్టించి పబ్బం గడుపుకుందామనీ వారికి రిక్త హస్తాలతోనే ఇంటికి పంపుతారని అన్నారు రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని దేశవ్యాప్తంగా అన్ని పార్టీలతో కలిసి మద్దతు పెంచుకుంటున్న బి ఆర్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్కు కు పెరుగుతున్న మద్దతును చూసి తట్టుకోలేక మాట్లాడుతున్నారని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ యూసఫ్ మియా తదితరులు పాల్గొన్నారు.



## ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎక్సైజ్ ఎస్పీ

**శామ్, ఏప్రిల్28(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. జానయ్య, కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్. కే. రహమాన్ అలీ కొత్తగూడెం డివిజన్ ఇన్స్పెక్టర్లు ఆర్ వెంకటేశ్వర్లు, ఎల్.రాజు, కే అబ్బయ్య ,రమాకాంత్, సబ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, తిరుపతి, సుమన్, గణేష్ ,విజయలక్ష్మి, రాజేందర్‌లు పాల్గొన్నారు.





## కిన్నెరసాని పైపులైన్ మరమ్మతు పనులు పరిశీలించిన చైర్‌పర్సన్

**శామ్, ఏప్రిల్28(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణ 36 వార్డులకు కిన్నెరసాని నీటి సరఫరా చేయు 800 షియస్.సి పైపు లైన్ రేగళ్ళ మండలం పెద్ద తండా, కాల్వ తండా వద్ద తేది. 27.04.2023 నాడు పైపు లైన్ పైన కొన్ని లీకులు ఏర్పడి కొత్తగూడెం పట్టణము యందు నీటి సరఫరా నిలిచిపోయినది. కొత్తగూడెం నియోజక వర్గ శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశములు, కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, భద్రాద్రి కొత్తగూడెం వారి ఆదేశములు అనుసరించి రేగళ్ళ మండలం కాల్వ తండా వద్ద నూతనముగా నిర్మించిన హెడ్వర్క్స్ వద్ద కె.టి.పి.యస్ కెనాల్ నుండి నీటి కాలువ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టుట జరుగుచున్నది. ప్రస్తుతము వేసవి కాలము దృష్ట్యా పట్టణ ప్రజలకు నీటి కొరత ఏర్పడా కుండా పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి మున్సిపల్ కమీషనర్ జి.రఘు, డి.ఇ., టి.నవీన్ కుమార్ తెల్లవారుజామున గం.5.00 లనుండి కిన్నెరసాని నీటి సరఫారా చేయు పైప్ లైన్ వద్ద ఉండి ప్రొక్లైన్, వర్కర్లచే యుద్ధ ప్రాతిప్రధికన మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమమునకు మున్సిపల్ ఏ.ఇ. డి.రాము గారు, టి.పి.యస్. బి. ప్రభాకర్, వార్డు కౌన్సిలర్లు ధర్మరాజు, పరమేష్ యాదవ్, అంబుల వేణు గోపాల్, బీఆర్ఎస్ నాయకులు మాదా శ్రీరాములు పాల్గొనడం జరిగినది.

